www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 25 డిసెంబర్ 2022

5

అన్నమయ్య



వెంకటరమణకు ఘన సన్మానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విజయవాడలో జరుగుతున్న 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో రాజంపేటకు చెందిన ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్, అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జివి పూర్ణచంద్, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి కొలకలూరి ఇనాక్ తదితరుల చేతుల మీదుగా ఆయన జ్ఞాపిక, ప్రశంసా పత్రం, మహాసభల ప్రత్యేక సంచికలను అందుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మాతృభాషను కాపాడుకోవడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగు వారిపై ఉందని చెప్పారు. అప్పుడే తెలుగు భాష పూర్వ వైభవం సంతరించుకుంటుందని పేర్కొన్నారు.



సత్కారం అందుకుంటున్న వెంకటరమణ

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

పులివెందుల పర్యటనలో ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/వేంపల్లె/పులివెందుల టౌన్

పులివెందులను ఆదర్శ నియోజకవర్గంగానూ, పట్టణాన్ని నగరం తరహాలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల పట్టణంలో మూడేళ్ల కిందట శంకుస్థాపనలు చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల ఆర్టీసీ బస్టాండు ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ పులివెందుల్లో ఆర్టీసీ బస్టాండు నిర్మాణంపై చంద్రబాబు చేసిన విమర్శకు సమాధానంగా, దేశంలోని ఆర్టీసీ బస్ టెర్మినల్స్ అన్నింట్లోకి అధునాతన హంగులతో రోల్‌మోడల్‌గా నిర్మించి ప్రారంభోత్సవాన్ని చేపట్టానన్నారు. పులివెందుల కూడళ్లను దేశమంతటా చూసేలా చేయాలని తెలిపారు. కదిరి రోడ్డును చూస్తే పులివెందుల్లో ఉన్నామా, ఏదైనా పెద్ద సిటీలో ఉన్నామా అనే అనుమానం కలిగిందని చెప్పారు. కూరగాయల మార్కెట్ నుంచి వైఎస్ఆర్ మెమోరియల్, అధునాతన హంగులతో నిర్మించిన రాయలాపురం బ్రిడ్జి, నాడు-నేడు ఆధునీకరించిన హైస్కూల్‌ను ప్రారంభించానని తెలిపారు. 2023 అక్టోబర్ నాటికి రూ.480 కోట్లతో కూడిన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని చెప్పా రు. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 2023 డిసెంబర్ నాటికి పులివెందుల్లో మహిళా డిగ్రీ కళాశాల, వేంపల్లిలో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలో మాల్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. 2023 మార్చి నాటికి పులివెందుల్లో స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌ను సైతం పూర్తి చేస్తామన్నారు. పులివెందుల, వేంపల్లి ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీటితోపాటు 2023 జూన్ నాటికి ఇడుపులపాయలో వైఎస్ఆర్ మెమోరియల్, ఉలిమెల సరస్సు, వేంపల్లిలో గండి ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆధునీకరిస్తామని తెలిపారు.

వైఎస్ఆర్‌కు సిఎం జగన్ ఘన నివాళి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌లో తన తండ్రి, కీ.శే. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఇడుపులపాయి వ్యవసాయ క్షేత్రంలోని గెస్ట్‌హౌస్‌లో బస చేసిన సిఎం 9.30 గంటలకు వైఎస్ఆర్ ఘాట్ వద్దకు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి చేరుకున్నారు. అక్కడ వైఎస్ఆర్ ఘాట్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి సిఎం పూలమాల వేశారు. అక్కడే చర్చికి వెళ్లి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. తల్లి విజయమ్మ, సతీమణి భారతిరెడ్డితో పాటు బంధువులతో కలిసి రెండు గంటల పాటు కిస్మిస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనలు పూర్తి అయిన తర్వాత క్రిస్మస్ వేడుకలకు వచ్చిన బంధువులను, స్నేహితులను పేరు పేరునా పలకరించారు.



ఆర్‌టిసి బస్టాండ్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభించిన సిఎం

పట్టణ పరిధిలో రూ.124.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవాలు చేశారు. రూ.65 లక్షలతో అభివృద్ధి, సుందరీకరణ చేసిన విజయ హోమ్ జంక్షన్, రూ.75.00 లక్షలతో కదిరి జంక్షన్, రూ.676 లక్షల వ్యయంతో 100 అడుగులకు విస్తరించిన కదిరి రోడ్డు, రూ.120 లక్షలతో నిర్మించిన కూరగాయల మార్కెట్, 429.50 లక్షల పాడా నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్, మైత్రి లేఅవుట్, రూ.870 లక్షలతో రాయలాపురం వద్ద నిర్మించిన నాలుగు లేన్ల బ్రిడ్జి, రూ.22.40 కోట్ల పాడా నిధులతో ఆధునాతనంగా నిర్మించిన పులివెందుల ఎపిఎస్ ఆర్‌టిసి బస్టాండు, రూ.14.60 కోట్లతో నిర్మించిన అహోబిలం నూతన మోడల్ ప్రభుత్వ హైస్కూలు, రూ.225 లక్షల సిఎస్ఆర్. నిధులతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, అభివృద్ధి చేసిన ప్లే గ్రౌండ్, రూ.50 కోట్ల ఎం.ఎ, యుడి నిధులతో రోటరీపురం వద్ద నిర్మించిన 10 ఎంఎల్‌డి. ఎస్‌టిపి, రూ.12.50 కోట్లతో పూర్తి యాంత్రీకరణతో నడిచే గార్బేజ్ ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్‌టిసి చైర్మన్ మాలికార్జున్‌రెడ్డి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిసి సాయికాంత్ వర్మ, ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

- ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లా అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన జిల్లా పర్యటన సందర్భంగా రాయచోటిలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను సందర్శించారు. జిల్లా అతిథి గృహం పనులు, ఎస్పీ కార్యాలయం, పరేడ్ గ్రౌండ్, ప్రభుత్వ భవనాల కోసం కేటాయించిన స్థలాలను సందర్శించారు. అనంతరం కలెక్టర్ గిరీషా, శాసన సభ వ్యవహారాల సమన్వయకర్త, ఎంఎల్ఎ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష్ జిల్లాలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ధనుంజయరెడ్డికి వివరించారు. రాయచోటి-వేంపల్లి రోడ్డు, కొత్త స్టేడియం, ఠాణా నుంచి రింగ్ రోడ్డు వరకు 4 లేన్ల రోడ్డు పనులు, మున్సిపల్ పనులు, ప్రజారోగ్య సంబంధిత పనులు, నగరవనం, ఎంఐజీ లేఅవుట్లలో రోడ్లు, నీటి వసతి, మౌలిక సదుపాయాల గురించి తెలియజేశారు. నీటిపారుదల శాఖ అధికారులు, జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతి, వాటికి సంబంధించిన పెండింగ్ పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ధనుంజయరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కలెక్టర్, జెసి తమీమ్ అన్సారియా, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ రాజు విశేష కృషి చేశారని అన్నారు. కొత్త జిల్లా ఏర్పాటయ్యాక ప్రజల ఆకాంక్షలు, అంచనాలు భారీగా పెరుగుతాయని, దానికి అనుగుణంగానే జిల్లా అధికారు యంత్రాంగం పనిచేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో కలెక్టర్ చురుగ్గా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.



అభివృద్ధి పనులపై కలెక్టర్, ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ధనుంజయరెడ్డి

ఏవైనా పెండింగ్‌లో ఉన్న పనులు లేదా చెల్లింపులు మొదలైన వాటికి అన్ని రకాల సహాయం అందించబడుతుందని చెప్పారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నూతన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లా అభివృద్ధికి ఇలాంటి సహకారం అందించాలని ఆయనను కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొత్త అన్నమయ్య జిల్లా ఏర్పాటైన తర్వాత తొలిసారిగా రాయచోటికి ధనుంజయరెడ్డి వచ్చారని, ఆయన సహాయ సహకారాలతో రాయచోటితో పాటు అన్నమయ్య జిల్లాను త్వరితగతిన అభివృద్ధి చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

2.5 లక్షల మందికి కొత్త పింఛన్లు

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

ప్రజాశక్తి - రాయచోటి

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం కింద 2023 జనవరి దాదాపు 2.5 లక్షల మంది కొత్త లబ్ధిదారులకు పింఛను ఇవ్వనున్నామని రేషన్ బియ్యం, చక్కెర తదితర వాటి అవసరానికి తగినంత లభ్యతను సరిచూసుకోవాలని, 8వ తరగతి విద్యార్థులకు ఈ నెల 29లో ట్యాబ్‌ల పంపిణీని పూర్తి చేయాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య ఆదేశించారు. శనివారం జిల్లాల కలెక్టర్లతో ఆయన వైఎస్ఆర్ పెన్షన్ కానుక, కొత్త రేషన్ కార్డులు, 8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌లు వంటి వాటిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన క్యాదర్శి మాట్లాడుతూ వైఎస్ఆర్ పెన్షన్ కానుకకు సంబంధించి, పథకం కింద ఇచ్చే మొత్తాన్ని రూ. 2500 నుంచి రూ. 2750లకు పెరుగుతుందని ఆమె చెప్పారు. నెల నుంచి దాదాపు 2.5 లక్షల కొత్త పింఛన్లు జోడించబడుతున్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులెవరినీ తొలగించమని, తప్పుడు వార్తలను నమ్మొద్దని ప్రజలకు తెలియజేయాలని జిల్లాల కలెక్టర్లను కోరారు. 8వ తరగతి విద్యార్థులకు జారీ చేసిన బైజుస్ ఎడ్యుకేషనల్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లకు సంబంధించి, ఈ నెల 29లోగా పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్లందరినీ ఆదేశించారు. అన్ని మంచి నాణ్యత లేని ట్యాబ్‌లను తిరిగి వెనక్కి తీసుకోవాలని కలెక్టర్లందరికీ సూచించారు. కొత్తగా జారీ చేయనున్న రేషన్ కార్డులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 50 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులను కొత్త లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని చెప్పార. వారికి జనవరి 2023 నుంచి రేషన్ అందుతుందని పౌరసరఫరాల కమిషనర్ అరుణ్ కుమార్ తెలిపారు. రేషన్ పంపిణీకి సరిపడా చక్కెర, ఎర్రపప్పు తదితర స్టాక్ లభ్యత ఉండేలా చూసుకోవాలని కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ రేషన్ పంపిణీకి సరిపడా బియ్యం, చక్కెర తదితర సరుకులు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా పౌరసరఫరాల అధికారి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

భూ కబ్జాలకు వ్యతిరేకంగా ఉద్యమం : సిపిఎం

ప్రజాశక్తి-పీలేరు

జిల్లాలో భూ కబ్జాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక భూ కబ్జాలు అధికమయ్యాయని చెప్పారు. అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మరింత ఎక్కువగా భూ ఆక్రమణలు జరుగుతున్నాయని తెలిపారు. శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ భూములను కాజేస్తున్నారని విమర్శించారు. పేదలు, దళితులకు ప్రభుత్వం మంజూరు చేసిన భూములు, ఇండ్ల స్థలాలు సైతం కబ్జా చేస్తూ, రౌడీల్లా దాడులకు పాల్ పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు అండగా నిలవవాల్సిన రెవెన్యూ అధికారులు, పోలీసులు సైతం కబ్జా దారులకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. తాము జిల్లా వ్యాప్తంగా బాధిత కుటుంబాలను సమీకరించి, వారికి అండగా నిలిచి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ బాబు, హరిశర్మ, శంకర పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

వాల్మీకిపురం: సమగ్ర శిక్ష విభాగం కలికిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంట్రాక్ట్ డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా సుదర్శన్ పని చేస్తున్నాడు. సెప్టెంబర్ నెలలో కోవిడ్ సోకి మృతి చెందాడు. ఇంటి పెద్దదిక్కు చనిపోవడంతో మృతుడి భార్య, పిల్లలు, అమ్మ దుర్భరజీవితం గడుపుతున్నారు. విషయం తెలుసుకున్న 1998వ బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులంతా తమలోని ఒక స్నేహితుడు మృతి చెందడం చలించిపోయారు. దీంతో ఆర్థిక సహాయం చేయాలని రూ.2,00,300లు పోగుచేసి మృతుడి భార్యకు అందజేశారు. తాను పనిచేస్తున్న సంస్థ నుంచి ఏమి అందించకపోవడం చాలా బాధాకరమని బాధితులు వాపోతున్నారు. ఒక స్నేహితుడు మృతి చెందాడని తెలుసుకుని, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, స్నేహం విలువ చెప్పిన వీరిని పలువురు అభినందించారు.

మైనార్టీ ద్రోహి సిఎం జగన్ :'బత్యాల'

రాజంపేట అర్బన్: వైసిపి అధికారంలోకి వచ్చాక జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిములను ఊచకోత కోస్తున్నాడని, ఆయన ముస్లింల ద్రోహి అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు అన్నారు. ముస్లిం సమాజంపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బత్యాల మాట్లాడుతూ నరసారావుపేటలో మైనారిటీ స్థలం విషయంలో ప్రశ్నించినందుకు వైసిపి మూకలు షేక్ ఇబ్రహీంను అత్యంత దారుణంగా హత్య చేశారని, రహమత్ అలీని తీవ్ర గాయాల పాలు చేశారని తెలిపారు. మైనారిటీల భూములను కబ్జా చేస్తున్నా ప్రశ్నించకూడదా, ప్రశ్నిస్తే హత్యలు చేస్తారా అని నిలాదీశారు. జగన్‌రెడ్డి మైనారిటీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని తెలిపారు. పథకాలలో ముస్లింలకు భారీ కోత పెట్టారని ఆరోపించారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలోనే వక్ఫ్ భూములు ఆక్రమించుకున్న దుస్థితి నేడు ఎదురైందన్నారు. ముస్లింల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సుబ్బ నరసయ్య నాయుడు, తెలుగు మహిళ అనసూయమ్మ, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రేవూరి వేణుగోపాల్, మైనారిటీ నాయకులు అబూబకర్, రాంనగర్ నరసింహ, జడ శివ, జ్యోతి శివ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ఉర్దూ సమ్మేళనానికి మహమ్మద్‌కు ఆహ్వానం



రాయచోటి టౌన్: హజరత్ సూఫీ సర్మస్త్ ఇస్లామిక్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ ఉర్దూ కవి సమ్మేళనానికి జిల్లా నుంచి ప్రముఖ ఉర్దూ కవి, లైఫ్ టైం అచీవ్మెంట్ గ్రహీత షేక్ మహమ్మద్ హాషింకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాలో ఆదివారం నిర్వహించే జాతీయ ఉర్దూ కవి సమ్మేళనంలో దేశం నలుమూలల నుండి ప్రముఖ ఉర్దూ కవులు పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేద విద్యార్థులందరికీ డిజిటల్ విద్య : 'చింతల'



విద్యార్థికి ట్యాబ్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థులకు భవిష్యత్‌లు డిజిటల్ విద్య అందించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహ న్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలికోన్న పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు ఎన్.జయమ్మ అధ్యక్షతన మండలంలోని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు వేల మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు తరగతి గది వెలుపల కూడా అవసరమైన సమయంలో అభ్యసనకు ఉపయోగపడేలా సిఎం విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ స్థాయిలోనూ పోటీకి సన్నద్ధులవుతారన్న ఆలోచనాతో సిఎం ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్ ఖాన్, పాఠశాల చైర్‌పర్సన్ కోమల, ఎంపిడిఒ మురళీమోహన్‌రెడ్డి, ఎంఇఒ బాలాజీ నాయక్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు షేక్ మహమ్మద్ షఫీ, పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.గిరిధర్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటా చలపతి, మస్తాన్ సాహెబ్, జిల్లా పర్యాటక శాఖ కౌన్సిల్ సభ్యులు షేక్ షాకీర్, కలికిరి ఎంఇఒ రంగనాథరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి.రామమూర్తి, సురేంద్రనాథ్‌రెడ్డి, శివశంకరయ్య, శోభారాణి, సురేంద్ర, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలి : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలని, ప్రజలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఐక్యంగా పని చేయడం ద్వారా ఆ హక్కులు రక్షించబడతాయని, ప్రజలు తమ ఖర్చును నిత్యావసరాలకు, అవసరం మేరకే పరిమితం చేయాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా కోరారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆహార, పౌరసరఫరాల శాఖ అధ్వర్యంలో 'వినియోగదారుల కమీషన్లలో కేసులను సమర్థవంతంగా పరిష్కరించడం' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా, కడప జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్ అబ్దుల్ రఫీక్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి వినియోగదారుల హక్కుల గురించి మాటాడుతూ వినియోగదారుల హక్కుల కోసం పోరాడుతున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు ఈ అంశంపై మాట్లడారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అధిక ధరలకు మందులు విక్రయించే కేసులు చాలా తక్కువగా ఉన్నాయని, చాలా అవుట్‌లెట్‌లు డిస్కౌంట్‌తో విక్రయి స్తున్నాయని, మందుల గడువు ముగియడం తదితర సమస్యలపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను పొందాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను రైతులు పొందే హక్కును కాపాడేందుకు అగ్రి ల్యాబ్‌లు ఉన్నాయన్నారు. ఏపీ వినియోగదారుల హక్కుల ఫోరమ్ సభ్యులు మాట్లాడుతూ కొన్ని సందర్భాలలో వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లుతోందని, అధికారులు త్వరగా పరిష్కరించాలని కోరారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి కొంత మంది విద్యార్థులు వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం అందుబాటులో ఉన్న హక్కుల గురించి మాట్లాడారు. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితుడు కడప జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్ అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను కాపాడేందుకు గాంధీ మార్గంలో నడుచుకోవాలని సూచించారు. మనము వినియోగదారునికి సేవ చేయడం లేదని, వినియోగదారుడు మనకు సేవ చేయడానికి అవకాశం ఇస్తున్నారన్న గాంధీ మాటలను గుర్తుంచుకోవాలని కోరారు. జెసి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వినియోగదారుల కమీషన్లు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో అధిక వినియోగం సామాజిక హోదాగా మారిందని, తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలందరూ ఖర్చును నిత్యావసరాలకు, అవసరం మేరకే పరిమితం చేయాలని కోరారు. అధిక వినియోగం అనే ఉచ్చు నుంచి యటపడాలని ఆమె అభ్యర్థించారు. **వీరబల్లి :** వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలని విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వి స్థానిక కస్తూరిభా గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి మధు సూధన్ రెడ్డి, ప్రభుత్వ డాక్టర్ వినయ్ బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది సుధాకర్ బాబు, సుబ్బయ్య కస్తూరిభా సిబ్బంది కల్పన, చందన పాల్గొన్నారు.

డిస్కస్ త్రోలో హరిలతకు కాంస్య పతకం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బి.కాం కంప్యూటర్స్ చదువుతున్న జి.హరిలత అనే విద్యార్థిని ఈ నెల 23వ తేదీన కడప యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్‌లో డిస్కస్ త్రో విభాగంలో కాంస్య పతకాన్ని సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తమ్ తెలిపారు. ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్ మేజర్ సి.విజయ్ భాస్కర్, అధ్యాపక సిబ్బంది శనివారం విద్యార్థినికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాంస్య పతకాన్ని సాధించిన విద్యార్థిని భవిష్యత్తులో క్రీడలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రీడలలో విద్యార్థిని నైపుణ్యం సాధించడానికి అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు.



విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల సిబ్బంది



సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, రామాంజులు

సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సిహెచ్.చంద్రశేఖర్, ఎ.రామాంజులు

రాయచోటి టౌన్ : ఈ నెల 22, 23వ తేదీల్లో రెండు రోజుల పాటు రాయచోటిలో నిర్వహించిన సిఐటియు అన్నమయ్య జిల్లా మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మహాసభలు విజయవంతం చేసినందుకు కార్మికులకు, ప్రజలకు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె.సుబ్బరావమ్మ, ఎం.బాలకాశి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శనివారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకూ కార్మికుల శ్రమను దోచుకుంటోందని వాపో యారు. ఉద్యోగ, కార్మికుల పట్ల వివక్షత చూపుతూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తోందని పేర్కొన్నారు. కార్పొరేట్ల కమీషన్ల కోసం పనిచేస్తూ కార్మికుల మీద అక్రమ కేసులు, నిర్బంధాలు చేస్తున్నారని వాపోయారు. మొదటి రోజు ర్యాలీ బహిరంగ సభకు 1600 మంది పాల్గొన్నారని, రెండవ రోజు 250 మందితో ప్రతినిధులసభలో జిల్లా అభివృద్ధికి పలు రకాల తీర్మానాలు చేసి వాటి అమలు కోసం ప్రభుత్వాల మీద ఆందోళన రూపంలో ఒత్తిడి తెస్తామన్నారు. మహాసభలకు సహకరించిన దాతలకు, పోలీస్, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. **నూతన కమిటీ ఎన్నిక..** సిఐటియు అన్నమయ్య జిల్లా కమిటీ అధ్యక్షులుగా సి.హెచ్. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎ.రామాంజులు, కోశాధికారిగా హరిశర్మతోపాటు 16 మంది ఆఫీస్ బేరర్స్, 33 మంది జిల్లా కమిటీ సభ్యులు 48 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రేషన్‌కార్డులు, పింఛన్ల తొలగింపు అన్యాయం

మదనపల్లె అర్బన్: పేదలకు అందిస్తున్న రేషన్ కార్డులు, పింఛన్లను అనర్హత పేరుతో తొలగించేందుకు కోసం రంగం సిద్ధం చేస్తున్నారని వెంటనే మానుకోవాలని సిపిఎం నాయకులు డి.ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 44 సచివాలయాలలో ఇప్పటికే ఈ ప్రక్రియ మొదలైందన్నారు. ఇందుకోసం సచివాలయ సిబ్బందితో రంగం సిద్ధం చేస్తున్నారని తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే తాము ముందుండి ప్రజల పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. ఇళ్లున్న వారికి, 300 యూనిట్లు కరెంట్ బిల్లు వచ్చిన వారికి, ఫోర్ వీలర్ ఉన్నవారికి పెన్షన్, రేషన్ కార్డులను తొలగించేందుకు కోసం జాబితాలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఈ తరుణంలో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే తాము తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

వాల్మీకిపురం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చునని మండలంలోని చింతపర్తి పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీవిద్య అన్నారు. శనివారం మండలంలో కూరపర్తిలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పరీక్షలు నిర్వహించి, మందులు, మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల వర్షాలు కురవడం వలన సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యంగా జీవిస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పి రమ్యశ్రీ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



జెజెఎం పథకం కింద నిర్మించిన వాటర్ హెడ్ ట్యాంక్

అభివృద్ధి పథంలో మహల్ గ్రామ పంచాయతీ

ప్రజాశక్తి-కలికిరి

మహల్ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ తస్లీమా రియాజ్ తెలిపారు. మహల్ గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం జెజెఎం పథకం కింద రూ.45 లక్షలు టెండర్ వర్క్ లో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి నట్లు పేర్కొన్నారు. బహుదా నది నుండి పైపులైను వేసి జెండా మాను వీధి, బండ్ల వీధి, కూచులు వీధి లో ఐరన్ పైపుల ద్వారా నీటి సదుపాయం కల్పిస్తామని చెప్పారు. వాటర్ వర్క్స్ సంబంధించిన నిధులు మంజూరైన వెంటనే గ్రామం లో నీటి సమస్యను అధికారుల ద్వారా గుర్తించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహల్ లోని షాదిమహల్కు ఎంపీ నిధులతో 4 లక్షల రూపాయలతో అధునాతన మరుగుదొడ్లు, 2లక్షలతో తాగునీటి సౌకర్యం, ఆర్డబ్ల్యూఎస్ గ్రాంటు ద్వారా తాగునీటి బోరు, మోటర్ వేసి, పంచాయతీ నిధులతో వంటశాలను నిర్మించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామంలో రూ.2.5 కోట్ల నిధులతో సచివాలయం, డిజిటల్లైబ్రరీ, విలేజ్ క్లినిక్ వంటి భవ నాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో ముస్లిం మైనారిటీ కమీషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ గోవర్ధన్తో కలసి మహల్ గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు.



లింగ వివక్షతపై ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

లింగ వివక్ష చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-గాలివీడు

లింగవివక్షపై వివక్షత చూపకూడదని వైద్యాధికారి డాక్టర్ మాధవి పేర్కొన్నారు. శనివారం వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ లింగ వివక్షతను ఇక ముగింపు అనే అంశంపై చర్చించారు. కడుపులో బిడ్డ పుట్టినప్పటినుంచి ఆడపిల్ల, మగపిల్ల అని వివక్ష చూపుతుంటారని, అటువంటి లింగ వివక్షతను నామరూపాలు లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు. ఎంపిడిఓ శేషాద్రినాయక్ మాట్లాడుతూ ఆడపిల్ల అంటే అబల కాదు సబల అనే నినాదం ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, మహిళల్లో చైతన్యం రావాలని అన్నారు. స్త్రీలను చిన్నచూపు చూడటం సరికాదని స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని అన్నారు. కార్యక్రమంలో ఎపిడి రెడ్డయ్య వెలుగు సిసిలు అంగన్వాడీ టీచర్లు, ఆనిమేటర్లు వెలుగు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.



ఎన్నికైన భజన కళాకారుల మండల కమిటీ సభ్యులు

భజన కళాకారుల మండల కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-గుర్రంకొండ

మండలంలోని భజన కళాకారుల మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ సమా వేశం వై.వెంకటరమణనాయుడు అధ్యక్షతన నిర్వహిం చారు. మండల అధ్యక్షులుగా వెంకటరమణారెడ్డి, కార్యదర్శిగా యం.శ్రీనివాసులు, కోశాధికారిగా ఆనంద, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ రెడ్డప్ప, కార్యని ర్వాహ కార్యదర్శులుగా నాగరాజు, రెడ్డప్పలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాన పద కళాకారుల కోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడతామని అన్నారు. జానపద కళాకారులకు రావల సిన న్యాయపరమైన డిమాండ్ల కొరకు పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యఅతిథిగా పులి మామిడి యాదగిరి, జానపద వృత్తి కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర నాయకులు ఎం.నారాయణ, చిత్తూరుజిల్లా కార్యదర్శి ఎం.ఎల్లారెడ్డి, వాయల్పాడు మండల అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, కలికిరి మండల అధ్యక్షులు వెంకటనాగులు, జానపద కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్సర్ పి150 బైక్ను ప్రారంభించిన ఎంపిపి

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు తాజ్ మోటార్స్లో సరి కొత్త ఫీచర్స్ గల బజాజ్ పల్సర్ పి 150 డిస్క్ పల్సర్ బైక్ను శనివారం ఎంపిపి మేడ విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, జిల్లా ఎక్స్పోర్ట్ సెక్రటరీ సయ్యద్ అమీర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు కరీముల్లా ఖాన్, పుత్త కోటేశ్వరరావు, పుత్త నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నందలూరు

మండల కేంద్రమైన నందలూరు దాసరిగడ్డలో డెంగీ జ్వరంతో బాలుడు మృతి చెందిన వార్త శనివారం ప్రచురిత కావడంతో శనివారం వైద్య సిబ్బంది మృతి చెందిన బాలుని ఇంటి వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల్లో జ్వర సర్వే, లార్వా సర్వే చేసి పిచికారీ ద్రావణం మందులను పిచికారి చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఖతీబ్ సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-గుర్రంకొండ



ఏకగ్రీవంగా ఎన్నికైన ఖతీబ్ సంఘ సభ్యులు

ఖతీబ్ సంఘం ఎన్నికలను శనివారం గుర్రంకొండ మహ మ్మదీయ మసీదులో కెపిన్ అగ మొహిద్దీన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. రెండు వందల సంవత్సరాల నుం చి ఖతీబ్ కుటుంబాలు గుర్రం కొండ విడిచి అనేక ప్రాంతాలలో స్థిరపడ్డారు. శనివారం బెంగళూరు, గడి, రాయచోటి, కర్నూలు, కడప, మదనపల్లి తదితర ప్రాంతాల నుంచి గుర్రంకొండకు చేరుకొని సుమారు 200 కుటుంబాలు సంఘంగా ఏర్పడ్డారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కెపిన్ ఆగామహిద్దీన్, అధ్యక్షునిగా ముస్తఫా సాహెబ్, ఉపాధ్యక్షులుగా గయాజ్ అహ్మద్, కిజాబుద్దీన్ జనరల్ సెక్రెటరీ కలీం, జావిద్, నజీర్ అహ్మద్, సెక్రెటరీ సద్దాం హుస్సేన్, ట్రెజరర్గా షామీర్, 12 మంది మెంబర్లును ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు. అనంతరం సంఘం వారు కలిస్తూను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో గుర్రం కొండ పట్టణానికి ఖతీబ్ కెపిన్. నజీర్ అహ్మద్, సంఘసమస్యలకు కెపిన్.అమీర్ఖాన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఖతీబ్ కుటుంబీకులు పాల్గొన్నారు.

నందినిపై హత్యాయత్నం చేసిన దోషులను అరెస్టు చేయాలి

పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి- కలకడ

నందినిపై హత్యాయత్నం దోషులను తక్షణం అరెస్టు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ,ధర్నా నిర్వహించారు. మండలంలోని బాటవారిపల్లెకు చెందిన వివాహిత నందిని (19) పై హత్యాయత్నం చేసిన భర్త, అత్తమామలను తక్షణమే అరెస్టు చేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి, న్యాయవాది ఈశ్వర్ డిమాండ్ చేశారు. నందిని పై హత్యాయత్నం జరిగి ఐదు రోజులు కావస్తున్న బాధ్యులైన భర్త చందునాయుడు, అత్తమామలను ఇంతవరకు అరెస్టు చేయలేదని, వారిపైన ఎలాంటి కేసు నమోదు చేయనందుకు నిరసనగా ఎపి ఒడ్డెర విద్యావంతుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, పోలీస్స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఎపి వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి రెడ్డయ్య, చల్లారెడ్డయ్య, ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్ మాట్లా డుతూ కమ్మ కులానికి చెందిన చందు నాయుడు పెళ్లి చేసుకున్న తర్వాత నందిని వడ్డెర కులమని చిన్న చూపు చూసి ఆమెను అవమా నించాడని ఆమెను ఏదో విధంగా వదిలించుకోవాలని తీవ్రంగా కొట్టిన క్రమంలో చిన్నమెదడుపై బలంగా కొట్టడంతో కోమాలేకి వెళ్లిపో యిందని, కారణమైన భర్త అత్తమామలను తక్షణ అరెస్టు చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీరా ములు, కలకడ మండల కమిటీ అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి రమణ, గౌరవాధ్యక్షులు సురేంద్ర, ఉపాధ్యక్షుడు కుమారప్ప, రమేష్, రెడ్డప్ప, పరం ధామ, శేఖర, ప్రసాద్, హరిబాబు, సాంబయ్య సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కలకడ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి



ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

చేతకాని విధానాలతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని పలు వీధుల్లో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని, విద్యుత్, బస్సు చార్జీలను అమాంతం పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పేందేకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, టిడిపి నాయకులు కుడుము శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ, గంజి మోహన, ఎం.డి.మస్తాన్, కనకంటి ప్రసాద్, సుకుమార్, షమీవుల్లా, ఆదినారాయణ పాల్గొన్నారు. **ములకలచెరువు :** మండలంలోని పాత ములకలచెరువు గ్రామంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ములకలచెరువు మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, అప్పల,గౌతమ్, చెన్నకేశవులు,గొట శివన్న,ప్రసాదు,ఆదెప్పా, భజయంత్రి రామానుజులు, విజయ్ కుమార్, డ్రైవర్ మహేష్, సుబ్బినాయుడు, సోమశేఖర, కట్టా హరి, గంగాదేవి, మంజుల, రమాదేవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు. **నందలూరు:** వైసిపి పాలనలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు సూచన మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆడపూరు లో నిర్వహించారు. కార్యక్రమంలో బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిసుబ్బరాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, శ్రీనాథ్, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, గుండు సురేష్, చామంతి పెంచలయ్య, మదనమోహనపురం ఉపసర్పంచ్ పెంచలయ్య, గౌస్ బెగ్, బుశెట్టి కిరణ్, గంగనపల్లి శీను, ఎంపీ రావు, శివకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-నందలూరు

మండలపరిధిలోని గొల్లపల్లిలో ఉన్న అక్షరపబ్లిక్ స్కూల్లో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు కరస్పాండెంట్ గొబ్బిళ్ల శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో పశువులపాకను ఏర్పాటు చేసి, కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. ఓ విద్యార్థి శాంటక్లాజ్ వేష ధారణలో అందరినీ అలరించాడు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** ఆర్ఎస్ రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాలలో ఏటిఎం రమ ణయ్య ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్రెడ్డి మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మించిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా ప్రార్ధనలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ యస్.అనూష, ప్రైమరీ ఇంచార్జి కస్తూరి, ప్రీప్రైమరీ ఇంచార్జి కళ్యాణి, సరస్వతి విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** మండల పరిధిలోని అమ్మచెరువుమిట్టలో గల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేవలం క్రైస్తవులు మాత్రమే జరుపుకొనే పండుగ కాదని దేశమంతా జరుపుకొనే పండగని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి చేతుల మీదగా కేక్ కట్ చేసి పిల్లలకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.లీనాకుమారి, కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి, యస్. అనుపమ, వెలుగుసిబ్బంది, పిల్లలు, వృద్ధులు పాల్గొన్నారు. **రాయచోటి :** స్థానిక చైతన్య విద్యా సంస్థల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కడప డివిజన్ ఎజియండి రమణ ఆదేశాలతో పి. మహబూబ్ బాషా ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఏసుక్రీస్తు జన్మ విధానాన్ని విద్యార్థులకు వివరించారు.ప్రేమ,సహనం కలిగి ఉండాలన్నారు. వేడుకల్లో ప్రిన్సిపల్స్ జి.సుబ్బోజి, వి.శివార్జునరెడ్డి బి.వి ప్రస న్నకుమారి, కె.రాధిక వైస్ ప్రిన్సిపల్స్ కె. జీవానందం, పి.ప్రసాద్, డీన్లు నాగ నరేంద్ర, నాగార్జున, సురేష్, అల్లాబక్షు ఇన్చార్జిలు నస్రీన్, జి.కె.హేమలత నాగమణి, శశికళ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రీజన్సీ నలంద పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-నందలూరు



బ్లీచింగ్ పిచికారి చేస్తున్న పంచాయతీ సిబ్బంది

మండల పరిధి లోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచా యతీలో పారిశుధ్య పనులు ముమ్మ రంగా కొనసా గుతు న్నాయి. గత వారం రోజులుగా గ్రామ పంచా యతీలోని 16 వార్డుల్లో పారిశుధ్య కార్య క్రమాలు పెద్ద ఎత్తున నిర్వ హిస్తున్నారు. ప్రధా నంగా వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ సున్నం చల్లి, మందు పిచికారి చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. విష జ్వరాలు ప్రబ లకుండా పెద్ద ఎత్తున పారిశుధ్య కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఇఒపిఆర్డి ప్రసాద్ తెలిపారు. మరో నాలుగు రోజులపాటు గ్రామ పంచాయతీలో మిగిలిన వార్డుల పారిశుధ్య పనులు కొనసాగించడం జరు గుతుందని తెలిపారు.

క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి -తంబళ్లపల్లి :

జిల్లాలో క్రీడల అభివృద్ధికి స్కూల్గేమ్స్ కమిటీ ప్రతినిధులు కృషి చేయాలని తంబళ్లపల్లి సర్పంచ్ నీలుఫర్ కోరారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్కూల్గేమ్స్ కార్యదర్శిగా ఎంపికైన ఎం.వసంతను శాలువాతో సత్కరించారు. జిల్లాలో మొట్టమొదటిగా మహిళను కార్యదర్శిగా ఎంపిక చేయడం హర్షినియమన్నారు. గ్రామీణప్రాంత విద్యార్థుల్లో క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ములకలచెరువు మార్కెట్ యాడ్ చైర్మన్గా రజిని

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

నియోజకవర్గంలోని ములకలచెరువు మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్గా మండలంలోని ఎద్దులవారిపల్లి పంచాయితీ దండువారిపల్లెకు చెందిన గంట్ల రజిని ఎంపికయ్యారు. ఈమె గతంలో కూడా మార్కెట్ యాడ్ చైర్మన్గా పనిచేశారు. బిసి మహిళగా తంబళ్లపల్లె మండలానికి ప్రాధాన్యత కల్పించి రెండవసారి తిరిగి ఆమెను ఎంపిక చేసేందుకు సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని మరింత పెంచి మార్కెట్ కమిటీ అభివృద్ధికి, వైసిపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు.

ప్రభుత్వ పథకాల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రభుత్వ పథకాల పురోగతిపై డిఎల్డిఒ లక్ష్మీపతి శనివారం బి.కొత్తకోట మండల ప్రజాపరిషత్లో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో హౌసింగ్, ఆయుష్మాన్ భారత్ , ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్, ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్సర్వే, కళ్యాణమస్తు, వైఎస్ఆర్ బీమా హౌసింగ్ సంబంధించిన బిబిఎల్ నుండి బిఎల్ వరకు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వాటిని అర్హులందరికీ వర్తింపజేయాలని అన్నారు. కార్యక్రమంలో డిఎల్డిఒ లక్ష్మీపతితో పాటు ఎంపిడిఒ శంకరయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పీలేరు ప్రాంతీయ ఆస్పత్రికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి-పీలేరు

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందివ్వడంలో పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ అస్పత్రి అన్ని విభాగాల్లోనూ ప్రథమ స్థానంలో ఉందని డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. శనివారం పీలేరు వంద పడకల ఆస్పత్రిని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, రోగుల స్థితిగతులను అడిగి తెలుసు కున్నారు. ఆపరేషన్ థియేటర్ను కూడా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని. వైద్య సేవలు బాగున్నప్పుడే పనిచేసే మనకు సమా జంలో తగిన గుర్తింపు, గౌరవం ఉటుందని అన్నారు. వైద్యసేవల్లో పీలేరుకు జిల్లాలో ప్రథమ స్థానం, రాష్ట్రంలో ఆరో స్థానంలో గుర్తింపు లభించిందని చెప్పారు.వైద్యులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిం చాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని కూడా పరిశీ లించారు. జిల్లాలో వివిధ దశల్లో జరుగుతున్న ఆస్పత్రుల నిర్మాణాలు మార్చి ఆఖరుకు పూర్తవుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు నియోజకవర్గంలో మొదటి విడత జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం పత్రాలను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి రైతులకు పంపిణీ చేశారు. శనివారం స్థానిక విఆఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పీలేరు, కేవీపల్లె, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం, కలికిరి మండలాలల్లో మొదటి విడత భూముల రీసర్వే పూర్తైన రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. భూసమస్యలు తలెత్తకుండా సరైన హద్దులు నిర్ణయించడంతోపాటు రికార్డుల్లో భూవివరాలు నమోదై ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, మైనారిటీ కమీషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్అహ్మద్, సర్పంచ్ డాక్టర్ హబీబ్బాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడప గిరిధర్రెడ్డి, జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, డిసిసిబి డైరెక్టర్ మస్తాన్, పార్టీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్రెడ్డి, వైస్ ఎంపిపిలు ఎన్వి చలపతి, హరిత వెంకట్రమణ, తహశీల్దారు జి.రవి, ఎంపిడిఒ మురళీమోహన్ రెడ్డి, ఎంఇఒలు బాలాజీ నాయక్, రంగనాథ రెడ్డి, హెచ్ఎం జయమ్మ పాల్గొన్నారు.

పెన్షనర్లు ఆందోళన చెందొద్దు : చైర్మన్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పింఛన్లు తొలగిపోతాయన్న ఆందోళన అవసరం లేదని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి అన్నారు. ప్రస్తుతం పెన్షన్లు విషయంలో నెలకొన్న గందరగోళం దృష్ట్యా శనివారం పురపాలక కార్యాలయంలో మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పేద ప్రజలకు పెన్షన్పై ఎటువంటి సమస్య తలెత్తకుండా నిష్పక్షపాతంగా విచారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తాను స్వయంగా సిఎంఒ కార్యాలయ అధికారులతో మాట్లాడానని తెలిపారు. ఆరు దశల పరిశీలన ద్వారా 99 శాతం పెన్షన్లు తిరిగి పునరుద్దరించబడతాయని సిఎంఒ అధికారులు తెలియజేసినట్లు పేర్కొన్నారు. కొంత మంది అక్రమార్కుల కోసం ప్రభుత్వం పెన్షన్ల వెరిఫికేషన్ కార్యక్రమానికి పూనుకొన్నదని, అర్హులైన ఏ ఒక్కరు పెన్షన్ కోల్పోరని భరోసా కల్పించారు.



విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ రాధాకృష్ణయ్య

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణయ్య అన్నారు. శనివారం జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం-దుష్పరిణామాలు అనే అంశంపై గ్రామ సచివాలయ మహిళా పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరగడం ఆందోళనకరంగా ఉందన్నారు. మత్తు పదార్థాలైన మద్యం, గంజాయి, హెరాయిన్, మార్ఫిన్, కోకైన్ వంటి వాటికి బానిసై జీవి తాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవి తాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. పిల్లలపై తల్లి దండ్రులు పర్యవేక్షణ ఉంచాలన్నారు. కార్యక్రమంలో గ్రామసచివాలయ మహిళా పోలీసులు రాణి, శ్రీలేఖ, రెడ్డిరాజేశ్వరి, లలిత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

బూర్లపల్లెలో గడప గడపకూ..

ప్రజాశక్తి - బి.కొత్తకోట

పిటిఎం మండలంలోని బూర్లపల్లి పంచాయతీ, తుమ్మరకుంట సచివాలయం పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి పాల్గొని గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలకు పరిష్కారక మార్గం అక్కడే చూపిస్తూ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని అధికారులును ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్రపద్మశాలి డైరెక్టర్ సురేందర్నాథ్, కాట్నగల్ బావజాన్, ఎంపిపి మహమ్మద్ఖాన్, జెడ్పిటిసి శివన్న, బుర్లపల్లి సర్పంచ్ సుబ్బారెడ్డి, ఎస్.లోకేష్, ఎన్.సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, తహశీల్దార్, ఎంపిడిఒ గిరిధర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఇ, ఎపిఎం శివ, ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, సర్పంచ్ మంజునాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గౌతమ్ రెడ్డి, ఎస్ఎస్ఎ ఫయాజ్, కుంచ శీన, శంకర, కార్యం మల్లిబాబు, ఎస్పి.బాబు, ఈశ్వర్ రెడ్డి, సాయి, సద్దాం, హుస్సేన్, సబ్జి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్కు 24 ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సీలీహిల్స్కు ఆర్టిసి 24 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని డిపో మేనేజర్ వెంకట్రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి పర్యాటకులు ఇక్కడ వచ్చి సందడి చేస్తుంటారని అన్నారు. కరోనా కాం ణంగా గత రెండు సంవత్సరాలుగా పర్యాటకులు తక్కువగా వచ్చారని, ప్రస్తుతం కరోనా ప్రభావం తక్కువగా ఉండడంతో పర్యాటకుల తాకిడి అధికంగా ఉండొ చ్చునని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని, పర్యాటకుల సౌకర్యార్థం 24 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు.



రెవెన్యూ, అగ్రికల్చరల్ సిబ్బందికి రీసర్వే పై సూచనలు ఇస్తున్న తహశీల్దార్

భూ రీసర్వేపై అవగాహన

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని తాహశీల్దార్ సభా భవనంలో శనివారం రెవెన్యూ, అగ్రికల్చర్ , సచివాలయ సిబ్బందితో భూ రీసర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ విఆర్ఎ సర్వేయర్, అగ్రికల్చర్ సిబ్బంది ముగ్గురు ఒక టీంగా ఏర్పడి సర్వేకి ముఖ్య పాత్ర వహించాలని తెలిపారు. అగ్రికల్చరల్ సిబ్బంది స్పెషల్ సూపర్వైజర్ తో సమానంగా పనిచేయాలని తెలిపారు. మండలంలో వందశాతం రీసర్వే త్వరగా పూర్తి చేయడానికి సిబ్బంది పనిచేయాలని అన్నారు. ఒకప్పుడు ఉన్న ఆర్ఎస్ఆర్ ఇప్పుడు డిజిటల్ ఆర్ఎస్ఆర్ గా మారిందని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్న పూర్తి హక్కులతో ఆక్రమణకు గురికాకుండా తీసుకోవడమే లక్ష్యం అని అన్నారు. అధికారులు దృష్టి పెట్టి ఖచ్చితమైన డేటాని రాబట్టాలని తెలిపారు. ప్రతి రైతు రిజిస్టర్ డాక్యుమెంటు, ఆధార్ కార్డు, ఫోటో అడ్రస్ ప్రూఫ్ ఫోన్ నెంబర్ డికెటి దారులైతే దరఖాస్తు పట్టా మొదలగునవి అధికారులకు సమర్పించి సర్వే చేయించుకోవాలని ఆయన కోరారు. వందకు నలభై మంది రైతులు చనిపోయారని వారి అనువంశికుల కింద రీ సర్వే చేయించకుంటే ఆన్లైన్ నమోదు చేస్తామని తెలిపారు. ఫ్యామిలీ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ ,ఫోటో తీసుకొని సచి వాలయంలో ముటేషన్కి దరఖాస్తు చేస్తే 21 రోజుల లోపల ఆన్లైన్ నమోదు చేస్తామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూములు రీసర్వే పరిధిలోకి రావని స్పష్టం చేశారు.

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

పుల్లంపేట : మండల కేంద్రంలోని ఎస్బివిడిఎస్ హైస్కూల్లో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు తిరుపతి రవి న్యూరో ఎమర్జెన్సీ హాస్పిటల్ డాక్టర్ సి రవిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరము జరుగుతుందని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే రోగులు పాత మెడి కల్ రిపోర్టులు వెంట తీసుకుని రావాలని సూచించారు. ఉచితంగా బిపి, షుగర్, బోన్ డెన్సిటీ పరీక్షలు చేయబడునని తెలిపారు. న్యూరో, ఆర్థో , దంత సమస్యలకు స్పెషలిస్టు డాక్టర్ల ద్వారా చికిత్స చేసి వైద్య సలహాలు, సూచనలు ఇస్తారని చెప్పారు. ఉచితముగా మందులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

ద్విచక్ర వాహనం అదుపుతప్పి దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. ముస్టూరు పంచాయతీ చల్లా వారి పల్లెకు చెందిన మణి, ప్రియాంక తమ ద్విచక్ర వాహనంలో నిమ్మనపల్లెకు వ్యక్తిగత పనులపై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో చల్లావారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇచ్చేందుకు ప్రయత్నించి, ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో కిందపడ్డారు. ప్రమాదంలో దంపతులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు 108 వాహ నంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మేయర్ సురేష్‌బాబుకు తీవ్ర అస్వస్థత

మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు

ప్రజాశక్తి – కడప ప్రతినిధి

కడప నగర మేయర్ కె.సురేష్ బాబు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం రాత్రి ఉన్నట్లుండి నరాలకు సంబంధించిన సమస్యకు గురి కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కడప నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఆయన అధికార వైసిపి జిల్లా అధ్యక్షునిగా, బిసి నాయకునిగా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. మేయర్‌కు అస్వస్థత విషయం తెలుసుకున్న జిల్లాలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- దేశంలోనే అధునాతన బస్ టెర్మినల్ నిర్మాణం
- 2023 మార్చి నాటికి స్పోర్ట్స్ కాంప్లెక్స్ సిద్ధం
- రూ.125 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు
- పులివెందుల పర్యటనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్



ఇడుపులపాయలోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/వేంపల్లె/పులివెందుల టౌన్

పులివెందులను ఆదర్శ నియోజ కవర్గంగానూ, పట్టణాన్ని నగరం తరహాలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల పట్టణంలో మూడేళ్ల కిందట శంకుస్థాపనలు చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల ఆర్టీసీ బస్టాండు ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ పులివెందుల్లో ఆర్టీసీ బస్టాండు నిర్మాణంపై చంద్రబాబు చేసిన విమర్శకు సమాధానంగా, దేశంలోని ఆర్టీసీ బస్ టెర్మినల్స్ అన్నింట్లోకి అధునాతన హంగులతో రోల్‌మోడల్‌గా నిర్మించి ప్రారంభోత్సవాన్ని చేపట్టానన్నారు. పులివెందుల కూడళ్లను దేశమంతటా చూసేలా చేయాలని తెలిపారు. కదిరి రోడ్డును చూస్తే పులివెందుల్లో ఉన్నామా, ఏదైనా పెద్ద సిటీలో ఉన్నామా అనే అనుమానం కలిగిందని చెప్పారు. కూరగాయల మార్కెట్ నుంచి వైఎస్ఆర్ మెమోరియల్, అధునాతన హంగులతో నిర్మించిన రాయలాపురం బ్రిడ్జి, నాడు–నేడు ఆధునీకరించిన హైస్కూల్‌ను ప్రారంభించానని తెలిపారు. 2023 అక్టోబర్ నాటికి రూ.480 కోట్లతో కూడిన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీటిని అందిస్తామని చెప్పా రు. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 2023 డిసెంబర్ నాటికి పులివెందుల్లో మహిళా డిగ్రీ కళాశాల, వేంపల్లిలో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తా మన్నారు. పులివెం దుల పట్టణంలో మాల్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. 2023 మార్చి నాటికి పులివెందుల్లో స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌ను సైతం పూర్తి చేస్తా మన్నారు. పులివెందుల, వేంపల్లి ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తా_మని తెలిపారు. వీటితోపాటు 2023 జూన్ నాటికి ఇడుపులపాయలో వైఎస్ ఆర్ మెమోరియల్, ఉలిమెల సరస్సు, వేంపల్లిలో గండి ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆధునికీకరిస్తామని తెలిపారు.



ఆర్‌టిసి బస్టాండ్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సిఎం జగన్



క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న సిఎం జగన్

వైఎస్ఆర్‌కు సిఎం జగన్ ఘన నివాళి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌లో తన తండ్రి, కీ.శే. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి శనివారం ఘనంగా నివా ళులర్పి ంచారు. ఇడుపులపాయి వ్యవసాయ క్షేత్రంలోని గెస్ట్‌హౌస్‌లో బస చేసిన సిఎం 9.30 గంటలకు వైఎస్ఆర్ ఘాట్ వద్దకు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి చేరుకున్నారు. అక్కడ వైఎస్ఆర్ ఘాట్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. సమీపంలోని వైఎస్ ఆర్ విగ్రహానికి సిఎం పూలమాల వేశారు. అక్కడే చర్చికి వెళ్లి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. తల్లి విజ యమ్మ, సతీమణి భారతిరెడ్డితో పాటు బంధువులతో కలిసి రెండు గంటల పాటు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనలు పూర్తి అయిన తర్వాత క్రిస్మస్ వేడుకలకు వచ్చిన బంధువులను, స్నేహితులను పేరు పేరునా పలకరించి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన సిఎం

పట్టణ పరిధిలో రూ.124.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవాలు చేశారు. రూ.65 లక్షలతో అభివృద్ధి, సుందరీకరణ చేసిన విజయ హోమ్ జంక్షన్, రూ.75.00 లక్షలతో కదిరి జంక్షన్, రూ.676 లక్షల వ్యయంతో 100 అడుగులకు విస్తరించిన కదిరి రోడ్డు, రూ.120 లక్షలతో నిర్మించిన కూరగాయల మార్కెట్, 429.50 లక్షల పాడా నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్, మైత్రి లేఅవుట్, రూ.870 లక్షలతో రాయలాపురం వద్ద నిర్మించిన నాలుగు లేన్ల బ్రిడ్జి, రూ.22.40 కోట్ల పాడా నిధులతో ఆధునా తనంగా నిర్మించిన పులివెందుల ఎపిఎస్ ఆర్‌టిసి బస్టాండు, రూ.14.60 కోట్లతో నిర్మించిన అహోబిలం నూతన మోడల్ ప్రభుత్వ హైస్కూలు, రూ.225 లక్షల సిఎస్ఆర్. నిధులతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, అభివృద్ధి చేసిన ప్లే గ్రౌండ్, రూ.50 కోట్ల ఎం.యుడి నిధులతో రోటరీపురం వద్ద నిర్మించిన 10 ఎంఎల్‌డి. ఎస్‌టిపి, రూ.12.50 కోట్లతో పూర్తి యాంత్రీకరణతో నడిచే గార్బేజ్ ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆర్‌టిసి చైర్మన్ మాలికార్జున్‌రెడ్డి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జెసి సాయికాంత్ వర్మ, ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్, పాడా ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలి

ఉక్కు సాధన ఐక్యవేదిక అధ్యక్షులు నారాయణ

ప్రజాశక్తి -కడప అర్బన్

జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్యవేదిక అధ్యక్షులు బి. నారాయణ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో రౌండ్‌టేబుల్‌కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీలలో భాగంగా జిల్లాలో ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలని చెప్పారు. గతంలో పలు ప్రభుత్వాలు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయే తప్ప దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎట్టకేలకు జిందాల్ ఆధ్వర్యంలో రూ.8,800 కోట్లతో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయం తీసుకోవడాన్ని ఉక్కు ఐక్యవేదిక తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉందని పేర్కొన్నారు. ఎందుకంటే సెయిల్ ఆధ్వర్యంలో 25 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 25 వేల మందికి పరోక్షంగాను ఉపాధి కల్పిస్తుందని చెప్పారు. కానీ జిందాల్ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ నిర్మిస్తే ప్రయివేటు వారికి, ప్రభుత్వ పెద్దలకు ఉపయోగంగా ఉంటుందే తప్ప ప్రజలకు మాత్రం కాదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు, మహిళలకు, వికలాంగులకు ప్రయివేట్ ఆధ్వర్యంలో నిర్మించే పరిశ్రమల్లో రిజర్వేషన్లు అమలు కావని పేర్కొన్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఈనెల 27న కడప ప్రెస్ క్లబ్ లో ఉక్కు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనికి రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ సిఆర్‌వి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎస్.ఎ. సత్తార్, బీఎస్పీ నాయకులు గురప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు డబ్ల్యూ. రాము, ఎంఆర్‌ఎఫ్ నాయకులు దస్తగిరి, ఐఎఫ్‌టియు నాయకులు జయరామయ్య పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉక్కు సాధన ఐక్యవేదిక నాయకులు

బదిలీ కౌన్సెలింగ్ రీషెడ్యూలు చేయాలి : యుటిఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీరాజ

ప్రజాశక్తి - కడప అర్బన్/బద్వేల్

విద్యాశాఖ ప్రస్తుతం నిర్వహిస్తున్న బదిలీలలో అసంబద్ధాల కారణంగా ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురి అవుతున్నారని, జిఒలోని అసంబద్ధాలను సవరించి ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం చేసిన తర్వాతనే బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించాలని దీనికి అనుగుణంగా బదిలీల షెడ్యూలులో మార్పులు చేపట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాధన విజయ్ కుమార్, పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం యుటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీల నిమిత్తం విడుదల చేసిన 187,190 జిఒలలో ఇచ్చిన మార్గదర్శకాల వల్ల అర్హులైన సీనియర్లు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు కష్టపడి రోలు పెంచినా వారి పోస్టులు రేషనలైజేషన్‌కు గురికావడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. గత బదిలీలలో రేషనలైజేషన్‌కు గురైన వారికి పాత స్టేషన్ పాయింట్లతోబాటు, ప్రిఫరెన్షియల్, స్పౌజ్ కేటగిరీలు వర్తింపజేయగా ఈ బదిలీలలో వాటిని నిరాకరించడంతో సీనియర్లు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికారుల వ్యవహారశైలి కారణంగా ఇప్పటికీ ఉపాధ్యాయులు కొందరు దరఖాస్తు చేసుకోలేక పోయారని చెప్పారు. వారికి బదిలీలలో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. 2020 బదిలీలకు ఇచ్చిన జిఒ 64లోని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బదిలీలను కొంతకాలం వాయిదావేసి సమస్యల పరిష్కారం పూర్తిగా జరిగిన తర్వాతనే బదిలీల కౌన్సెలింగ్ చేపట్టాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. దావుద్దీన్, నాయకులు కరీముల్లా, కిరణ్ పాల్గొన్నారు.

పది మందికి పెన్షన్ కట్

ప్రజాశక్తి-కలసపాడు



అధికారులతో మాట్లాడుతున్న బాధితురాలి తండ్రి

ఈనెల వరకు పింఛను తీసుకున్న పది మంది లబ్ధిదారులకు జనవరి నుంచి నిలుపుదల చేసినట్లు సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ నోటీసులు జారీ చేశారు. ఎప్పటి నుంచో పింఛను తీసుకుంటున్న వారికి వచ్చే నెల నుంచి కోత విధించడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముదిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన లాకా బాలయ్య కుమార్తె సింగరమ్మ వికలాంగ పింఛను తీసుకునేది. జనవరి నుంచి పింఛను రాదని శనివారం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ నోటీసులు ఇచ్చాడు. దీంతో తండ్రి, కుమార్తె ఎప్పటి నుంచో ఇస్తున్న పింఛను ఎందుకు ఇవ్వరని ప్రశ్నించగా 'మీకుటుంబంలో ఆదాయపన్ను అధికంగా కడుతున్నారని, అందుకు నిలిపేస్తున్నారు' అని అధికారులు సమాధానమిచ్చారు. పేదకుటుంబానికి చెందిన వారమని, తన కుమారుడు చదువుకుని ఏదో కంపెనీలో పనిచేస్తున్నాడని, పింఛన్ రాకపోతే ఎలా బతికేదని తండ్రి వాపోయారు. తన కుమార్తెకు పెళ్లీడు వయసు వచ్చినా వివాహం చేయలేని పరిస్థితి తమదని, ఆమెకు ఆసరా ఉంటున్న పింఛను తొలగిస్తే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పట్టణంలోని శ్రీ వైష్ణవీ ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఇ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కళాశాల కరస్పాండెంట్ ఆర్. వి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జన్మదినం సందర్భంగా ఈ పండుగను అన్ని ప్రదేశాల్లో ఘనంగా చేసుకుంటారన్నారు మనుషులందరూ శాంతి మార్గములో నడవాలని ఇదే ఆ ఏసుక్రీస్తు మనకిచ్చిన సందేశమని తెలిపారు. అనంతరం డైరక్టర్ కల్యాణి మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని మతాలు సమానమని అందరూ స్నేహ భావంతో మెలగాలని తెలియజేశారని చెప్పారు. ప్రిన్సిపల్ మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సర్వ మత సమ్మేళనం గురించి విద్యార్థులు మంచి భావన అలవర్చుకోవాలని కొనియాడారు. తర్వాత విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో, క్రిస్మస్ తాత వేషాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి కేశవరాయుడు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు స్మృతి సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ మేనేజర్ ఎస్. జిలానీ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డెఎన్ యుఎల్ఎం, ఏపి మెప్మా సహకారంతో ఎస్ఎస్ సొల్యూషన్స్ వారి ఆధ్వర్యంలో వివిధ కోర్సులందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్ కూడా ఇవ్వనున్నామని తెలిపారు. బ్యూటీషియన్ కోర్సుకు పది పాస్ అయి ఉండాలని పేర్కొన్నారు. 65 రోజులు శిక్షణ ఉంటుందని తెలిపారు. లాజిస్టిక్స్ కోర్సుకు ఇంటర్ పాసైన వారికి 60 రోజులు శిక్షణా కాలమని తెలిపారు. హార్డ్ వేర్ నెట్ వర్కింగ్ కోర్సుకు పది పాసై ఉండాలని, 60 రోజులు శిక్షణా కాలమని తెలిపారు. సిసి టివి ఇన్‌స్టాలేషన్ కోర్సు కోసం పది పాస్ అయి ఉండాలని, 60 రోజులు శిక్షణా కాలమని పేర్కొన్నారు. టివి రిపేర్ టెక్నీషియన్స్ కోర్సుకు పది పాస్ అయి ఉండాలని, దీనికి 60 రోజులు శిక్షణా కాలమని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు కడప కో ఆపరేటివ్ కాలనీ కళావతమ్మ హాస్పిటల్ ఎదురుగా ఎస్‌బిఐ బ్యాంక్ పై ఉన్న తమ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.వివరాలకు 81060 59836, 9908974770 లలో సంప్రదించాలని తెలిపారు.



షరీఫ్‌ఖాన్‌ను సన్మానిస్తున్న ఆడిటర్లు , వ్యాపారులు

షరీఫ్ ఖాన్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిఎస్‌టి చట్టం వచ్చిన తర్వాత రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తం వ్యాపారులు, ఆడిటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఢిల్లీలోని జిఎస్‌టి కౌన్సిల్ చైర్మన్ వివేక్ డొగ్ర దృష్టికి తీసుకువెళ్లిన ఏపీటీపీసీఏ రాష్ట్ర అధ్యక్షులు షరీఫ్‌ఖాన్‌ను జిల్లాలోని టాక్స్ ప్లేయర్స్ శనివారం ఘనంగా సన్మానించారు. జిఎస్‌టి చట్టం వచ్చిన తర్వాత దేశంలోని వ్యాపార వర్గాల, ఇతర అసోసియేషన్లు, ఆడిటర్ అసోసియేషన్స్ ఇంతవరకు ఢిల్లీలోని జిఎస్‌టికౌన్సిల్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లిన దాఖలాలు లేవని టాక్స్ పేయర్స్ పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు షరీఫ్ ఖాన్ కడప కీర్తిని ఢిల్లీకి తీసుకువెళ్లడం గర్వంగా ఉందన్నారు. వ్యాపారులు, ఆడిటర్లు సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా పదిమందికి మంచి చేయాలనే తపన ఉన్న షరీఫ్ ఖాన్‌ను అభినందించడం శుభ పరిణామమని రాష్ట్ర అధ్యక్షులుగా పదవి చేపట్టిన ఆరు నెలల కాలంలో ఎన్నో మంచి పనులు చేశారని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అసోసియేషన్ నాయకులు కూడా అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు.

నేడు నెలనెలా సీమ సాహిత్యం సదస్సు

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 115వ సదస్సును ఈనెల 25న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదస్సులో 'బండ్ల వేంకట రమణయ్య జీవితం –సాహిత్యం' అనే అంశంపై ప్రొద్దుటూరుకు చెందిన విశ్రాంత తెలుగు పండితులు ఎ.సి.దస్తగిరి ప్రసంగిస్తారని తెలిపారు.

మస్కట్ నుంచి స్వగ్రామానికి చేరిన మహిళ

ప్రజాశక్తి - కడప అర్బన్



శంకరమ్మను మస్కట్ నుంచి క్షేమంగా తీసుకువచ్చిన పోలీసులు

బి. మఠం మండలానికి చెందిన శంకరమ్మ అనే మహిళ ఏజెంట్ మాయ మాటలు నమ్మి మోసపోయింది. అక్కడికి వెళ్లిన తరువాత జీతం ఇవ్వకుండా పనిచేయించుకుండడంతో ఆమె తనను రక్షించాలని, స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పి అన్బురాజన్‌కు సెల్ఫీ వీడియో ద్వారా వేడుకున్నారు. తక్షణమే స్పందించిన ఎస్పి స్వదేశానికి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. క్షేమంగా బి. మఠానికి చేరుకున్న మహిళ ఎస్.శంకరమ్మ. ఉపాధి కోసం గల్ఫ్‌లోని మస్కట్‌కు వెళ్లి మోసపో యాయని చెప్పారు. మాయ మాటలతో తనను ఏజెంట్ మభ్యపెట్టి మస్కట్‌కు పంపి అక్కడ సరియైన వసతులు లేక ఇబ్బంది పడ్డానని పేర్కొన్నారు. ఎస్పి చలువతో మైదుకూరు డిఎస్‌పి వంశీధర్ గౌడ్ సహకారంతో స్వగ్రామానికి చేరుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఎస్‌పికి, డిఎస్‌పికి, పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైవీయూను సందర్శించిన జడ్జి

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయాన్ని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎన్. సోలమన్‌రాజు శనివారం సందర్శించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న కోర్సులు, వసతులు, విశ్వవిద్యాలయ ప్రత్యేకతల గురించి ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య వివరించారు. సమాన అవకాశాల విభాగం సంచాలకులు డాక్టర్ ఎమ్. ఎమ్. వినోదిని, ఆచార్య ఎ.జి.దాము న్యాయమూర్తిని కలిశారు. జిల్లా ప్రిన్సిపల్ జడ్జి సోలమన్ రాజు బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. దేశంలోనే అతిపెద్ద పత్రమైన జెయింట్ వాటర్ లిల్లీ కొలనును సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బొటానికల్ గార్డెన్ అరుదైన మొక్కల నిర్వహణ గురించి ఆచార్య ఎం. మధుసూదన్ రెడ్డి వివరించారు. అనంతరం పరిపాలన భవనంలో ఉన్న ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. అక్కడ విద్యార్థులు ప్రదర్శించిన చిత్రాలను చూశారు. గ్యాలరీ ఆకర్షనీయంగా ఉందంటూ నిర్వాహకులను ప్రశంసించారు. ఆర్ట్ గ్యాలరిలోని చిత్రాల గురించి బాధ్యులు, లలిత కళల శాఖ సమన్వయకర్త మృత్యుంజయరావు వివరించారు. సహ ఆచార్యులు డాక్టర్ ఎన్. గణేష్ నాయక్, డాక్టర్ సతీష్ బాబు, అకడమిక్ కన్సల్టెంట్స్ డాక్టర్ టి.సురేశ్ బాబు, సి.హెచ్. వెంకటేష్ పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చిన శ్రీమన్నారాయణ

కడప అర్బన్ : నాలుగువేలమంది విద్యార్థులకు పైగా కూచిపూడి కళాకారులుగా తీర్చి కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి మహంకాళి శ్రీమన్నారాయణ అని యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగం అధ్యాపకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ దేశంలోని కూచిపూడి కళాకారుల్లో వయోధికుడైన మహంకాళి శ్రీమన్నారాయణ అమృత్ అవార్డును అందుకున్న సందర్భంగా ఆయన ఇంటికి వెళ్ళి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ శ్రీమన్నారాయణ జాతీయస్థాయిలో మూడువేలకు పైగా నృత్య ప్రదర్శన లిచ్చారని పేర్కొన్నారు. యక్షగాన చక్రవర్తి అయిన మహంకాళి సత్యనారాయణ కుమారుడని, బాల్యంలో తండ్రివద్దనే కూచిపూడి నృత్యాన్ని నేర్చుకున్నారని తెలిపారు. జనవరిలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనుండడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో లలితకళల విభాగం అధ్యాపకులు డాక్టర్ కొప్పోలు రెడ్డిశేఖర్‌రెడ్డి, వలసిగాండ్ల సుధాకర్, కర్నాటక సంగీతం అధ్యాపకులు జి.వెంకటేశ్వర్లు, కూచిపూడి నాట్య అధ్యాపకురాలు కె.కామేశ్వరి, కీబోర్డు అధ్యాపకులు వలసిగాండ్ల సుబ్బరాయుడు, శ్రీహరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.సుబ్బారెడ్డి, శ్రీమన్నారాయణ రెండవ కుమారుడు మహంకాళి పాల్గొన్నారు.

వెయ్యి మంది పేదలకు వస్త్రదానం

కడప అర్బన్ : కీర్తిశేషులు గునిశెట్టి మాడి సుబ్బయ్య, ధర్మపత్ని సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గునిశెట్టి పుల్లయ్య, కుటుంబ సభ్యులు, మనుమడు గునిశెట్టి సాయికుమార్ ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని కడప కార్పొరేషన్ 17వ డివిజన్ చిన్న ముసల్ రెడ్డిపల్లెలోని స్వగృహంలో పేదలకు అన్నదానం, వస్త్రాదానం చేశారు. ఇందులో 500 మంది మహిళలకు చీరలు, రవికలు, 500 మంది పురుషులకు పంచెలు, చొక్కాలు, యువకులకు ఒక జత ప్యాంటు, చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గునిశెట్టి సాయికుమార్ మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల సందర్భంగా ఈ కొత్త దుస్తులు ఉపయోగ పడతాయన్నారు. పేదల ఆకలి తీర్చడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గునిశెట్టి చెన్నమ్మ, మాధవి, సాయికిరణ్, మాధురి, మనవళ్ళు, మనవరాలు మరియు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : 'బత్యాల'

ఒంటిమిట్ట : రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, రాబోయే ఎన్నికల్లో ఈ పాలనకు చరమగీతం పాడాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయులు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఒంటిమిట్ట షాది ఖానాలో టిడిపి కార్యకర్తలకు 'ఇదేంఖర్మ మనరాష్ట్రానికి'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గెలిపించుకొని తిరిగి రామ రాజ్యం తెచ్చేందుకు అందరం కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో శంకుస్థాపన పలకాలే దర్శనం ఇస్తున్నాయని అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి ఇన్‌ఛార్జి గజ్జల నరసింహారెడ్డి, కొత్తపల్లి బెబ్బులి వెంకటరాయుడు, మైనార్టీ నాయకుడు నరసన్న గారిపల్లి ఈశ్వరయ్య, రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి ఓబులేని సుబ్బమ్మ, టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి వి.పి రమణ రామదాసు, మౌలాలి, తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, మామిళ్ల రామకృష్ణ చింత గింజల సుబ్రమణ్యం, గ్యాస్ బాబయ్య, నడింపల్లి మౌలాలి మోదుగల నరసింహులు డాక్టర్ వీరభద్రయ్య భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కొలతల్లో మోసాలపై ప్రశ్నించాలి

ప్రజాశక్తి - కడప




మాట్లాడుతున్న లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ఎం. వి. రమేష్

తూకాలు కొలతలలో జరిగే మోసాలను తెలుసుకొని వాటిని ప్రశ్నించాలని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి. రవీంద్రనాథ్, లీగల్ మెట్రాలజీ విభాగ ఇన్‌స్పెక్టర్ ఎం.వి. రమేష్ విద్యార్థులకు సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం –2022 పురస్క రించుకొని శనివారం కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వినియోగదారులుగా మనమ ందరమూ తూకాలు, కొలతలలో జరిగే మోసాలను పసిగట్టాలని తెలిఆపరు. లీగల్ మెట్రాలజీ విభాగ ఇన్‌స్పెక్టర్ తూనికలు కొలతల్లో జరిగే మోసాలను విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రదర్శన రూపంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ విభాగపు సిబ్బంది తూనికలు కొలతల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, అర్థశాస్త్ర అధ్యా పకులు శివరాం, విజయ్ కుమార్ జాతీయ వినియోగదారుల దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ర్యాలీలో పాల్గొని వినియోగదారుల హక్కుల గురించి నినదించారు. **పోరుమామిళ్ళ :** వస్తువులు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పక తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్‌లో కామర్స్, ఏకనామిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్ జాలా ప్రభాకర్ విచ్చేసి వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కామర్స్ హెడ్ శ్రీనువాసులు , ఎకనమిక్స్ హెడ్ గురమ్మ అధ్యాపకులు యంబడి ఈశ్వరయ్య , బాబు రవిచంద్ర , శివారెడ్డి , మల్లిఖార్జున, నగేష్, సబిత, నరసింహా రెడ్డి, నరసయ్య, చైతన్య, నరసింహా రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు మూలం పెరియార్

ప్రజాశక్తి - బద్వేలు



పెరియార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సమితి చైర్మన్

సమ సమాజ స్థాపనకు మూలం పెరియార్ రామస్వామి అని పూలే ఆశయసాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పెరియార్ రామస్వామి 49 వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా పెరియార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరియార్ వి రామస్వామి తమిళనాడులోని ఈరోడ్ జిల్లా కోయంబత్తూర్‌లో సెప్టెంబర్ 1879లో జన్మించి కుల వివక్షత, మూఢవిస్వాసాలు, మత చాందస ఆచార వ్యవహారాలపై పోరాటాలు చేశారని చెప్పారు. మద్యపానం వల్ల పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురై ఆర్థికంగా చితికిపోవడం చూసి మద్యపాన నిషేధ ఉద్యమాన్ని నడిపారని పేర్కొన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే సమ సమాజం, కమ్యూనిజం రావాలని కోరిన సంఘ సంస్కర్త పెరియార్ అని కొనియాడారు. అంతటి మహోన్నత వ్యక్తి ఆశయాల సాధనకు అభ్యుదయ వాదులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు పి.అనిల్ కుమార్, ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సత్తార్, అన్వర్‌బాష, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు సి.నారాయణ, ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అధ్య క్షులు యం.పిచ్చయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.విజయకుమార్, డిబిఎఫ్ నాయకులు చిన్నయ్య, బి.సి నాయకులు సి.రంగరాజు, మహబూబ్ సాహెబ్, జయరాం, ఖాజాహుసేన్, వీరా, నారాయణ పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు పంపిణీ

ఒంటిమిట్ట : మండూస్ తుపాను బాధితులకు శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎంఎల్‌ఏ మేడా మల్లికార్జునరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. గొల్లపల్లి గ్రామంలో తుపాను కారణంగా గోడ కూలి మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. మృతిరాలి భర్త నాగయ్యకు రూ. 4 లక్షల చెక్కును అందజేశారు. ఇల్లు కోల్పోయిన శంకరమ్మకు రూ. 9,500 చెక్కును తహశీల్దార్ శ్రీనివాసులు సమయంలో అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి గడ్డం జనార్దన్ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, శివారెడ్డి గజ్జల శ్రీనివాసులురెడ్డి, రెడ్డయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పండుగ పూటా పస్తులు తప్పవా..!

- అమృతనగర్ వాసులకు అందని రేషన్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

తమకు పండుగ పూట కూడా పస్తులు తప్పవా అని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృతనగర్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెలలో అందాల్సిన చౌకబియ్యం సరఫరా కాలేదని వారు తెలిపారు. క్రిస్మస్ పండుగ వచ్చినా బియ్యం అందకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 142 ఎఫ్‌పి షాపు నుండి తమకు రేషన్ బియ్యం అందాల్సి ఉందని, తమకు ఏరోజూ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. కనీసం పండుగ పూటైన బియ్యం సరఫరా చేయాలని అడిగితే 'పై నుండి రాలేదు.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి' అని దురుసుగా మాట్లాడుతున్నారని తెలిపారు. అమృతనగర్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా, వెనుకవైపు ఉన్న దాదాపు 300 కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యం ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత బియ్యం తమకు ఇచ్చారని అన్నారు. సమస్యను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన డీలర్‌ను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానం చెప్పారని తెలిసిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పండుగ రోజైనా పప్పన్నం తినేలా న్యాయం చేయాలని పేదలు కోరుతున్నారు.



బియ్యం అందలేదని వాపోతున్న లబ్ధిదారులు

'ఆర్‌ఇఎస్‌ఎస్‌విజె' విద్యార్థికి ద్వితీయ బహుమతి

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ఆర్‌ఇఎస్‌ఎస్‌విజె కళాశాల విద్యార్థి ఆఫ్తాబ్ అన్సారి బాక్సింగ్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించారు. ఈనెల 17నుంచి 21వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయస్థాయి బాక్సింగ్ పోటీల్లో విద్యార్థి 50కిలోల విభాగంలో బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా శనివారం కళాశాల చైర్మన్, కరస్పాండెంట్ డిఎల్ రవీం ద్రారెడ్డి అభినందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆఫ్తాబ్ అన్సారిని అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో పోటీల్లో ప్రతిభను కనబరిచి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.



విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి : డివైఎఫ్‌ఐ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

డివైఎఫ్‌ఐ పోరాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌ఐ, పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు వయో పరిమితి రెండేళ్ల పెంచుతున్నట్లు ప్రకటించడం పట్ల ఆ యూనియన్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఆ మేరకు డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ స్థానిక కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ తక్షణమే పరీక్ష గడువును నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి కనీసం 3 నెలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వయోపరిమితిని మరో మూడేళ్లకు, పరీక్ష గడువును మరో నెలకు పెంచాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్‌ఐ నిరుద్యోగులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వెంకటేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

ఖైదీలకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

స్థానిక సబ్‌జైల్‌లో శనివారం ఖైదీలకు జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి షేక్ బాబా ఫక్రుద్దీన్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గృహ హింస, వరకట్న నిషేధ చట్టాలపై వివరించారు. బాల్య వివాహాలు, సారాయి కేసుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ హర్షవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు ముని సుబ్బారెడ్డి, భూతమాపురం సుబ్బారావు, కోర్టు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

మూడేళ్లు గడిచినా మభ్యపెట్టడమే..


ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి మూడు ఏళ్ల గడిచినా ప్రారంభించకుండా ఇంకా మభ్యపెడుతున్నారని టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం సాయంత్రం ఉక్కు ఫ్యాక్టరీ మీద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీ వస్తే రాయలసీమకు, కడప జిల్లాలో నిరుద్యోగ సమస్య తీరుతుందనుకున్నామన్నారు. నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. నిరుద్యోగులను మభ్యపెట్టడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, పొన్నతోట శ్రీనివాసులు, జయచంద్ర, నెల్సన్ కుమార్, ఫిలిప్, సోపాల రాజా, గోపాల్, విల్సన్, పురుషోత్తం, ప్రభాకర్, రమేష్, రాజు, మంటి రాజు, చెన్నయ్య, కుళ్లాయప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జై భీం భారత్ పార్టీ జిల్లా కన్వీనర్ పల్లె రమేష్ ఆధ్వర్యంలో అమృత్‌నగర్లో గాయపడిన వ్యక్తికి శనివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బాధితుడు వెంకటేష్ బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండగా, వారం క్రితం గాయపడ్డాడు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని జైభీమ్ భారత్ పార్టీ కడప జిల్లా వారిని సంప్రదించడంతో చౌటపల్లి నివాసి మార్తల ఓబులరెడ్డి ఒకనెల వరకు సరిపడా సరుకులు, కూరగాయలు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ శివశంకర్, బద్రి, కాంతయ్య, టి.కుమార్, ఎమ్.కుమార్, శ్రీకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందిస్తున్న దాతలు

పేదలను ఆదరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పేదల అవసరాలను గుర్తించి వారినిఆదరించిన రోజు గాందీజీ కలలుగన్న సమసమాజం ఏర్పడు తుందని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్షణ్ మోరే పేర్కొన్నారు. స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి గంగుల వెంకట నారాయణరెడ్డి, సత్యవతి సహకారం అందించారన్నారు. సాహిత్య, శుభన్, వెంకటరమణ పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సాహిత్య

సమస్యలు తీరనప్పుడు సమావేశాలెందుకు..?

- పైప్‌లైన్ లీకేజీలో అవకతవకలు, సచివాలయ సిబ్బంది పనితీరుపై సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక నగర పంచాయతీలో శనివారం మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశం రసాబాసాగా సాగింది. ఎజెండాలో పొందుపరిచిన సిసి రోడ్లు, డ్రెయినేజీకి సంబంధించిన అంశాలను కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం సమావేశంలో కొందరు కౌన్సిలర్లు తమ వార్డులోని సమస్యలను చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ జగన్నాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ఐదవ వార్డు కౌన్సిలర్ తుంగ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ పైప్‌లైన్ లీకేజి పనుల్లో చాలా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీనిపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలని అధికారులను కోరారు. సచివాలయ సిబ్బంది వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, కౌన్సిలర్లకు, సచివాలయ సిబ్బందికి కలిపి సమావేశాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వార్డు సమస్యలను ఏడాదిన్నర నుండి అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 20వ వార్డు కౌన్సిలర్ అలీ మాట్లాడుతూ వీధిదీపాలు అడిగితే లేవని, ప్రయివేట్ రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఎలా వేస్తారని అధికారులను ప్రశ్నించారు. కౌన్సిలర్లచే ఎన్నుకోబడిన కో-ఆప్షన్ సభ్యులకే ప్రాధాన్యత ఇస్తున్నారని కమిషనర్‌పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డి ఆరోపణల్లో వాస్తవముందని సమావేశంలోనే ఆధారాలతో సహా చూపించారు. ఆరో వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి మాట్లాడుతూ చాలా మంది నిరుపేదలకు పింఛన్లు తీసేశారని, అర్హులకు మళ్లీ పించన్ అందించాలని అధికారులను కోరారు. 19వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ఈశ్వరి మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలు తీర్చనప్పుడు ఈ సమావేశాలు ఎందుకు అంటూ అధికారులను ప్రశ్నించారు. మూడో వార్డు కౌన్సిలర్ భాస్కర్ మాట్లాడుతూ సమస్యలను పట్టించుకోవడంలేదని, వార్డులో ఏ పని చేశారో సమాధానం చెప్పాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుందరయ్య నగర్ బ్రిడ్జి అనుమతులు వచ్చి ఏడాది కావస్తున్నా నిర్మాణం మాత్రం ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. కౌన్సిలర్లు సమావేశంలో సమస్యలపై ప్రశ్నించడంతో సమాధానాలు చెప్పలేక అధికారులు మౌనం వహించారు. ఇక్కడ జరిగే పరిస్థితులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కౌన్సిలర్లు పేర్కొన్నారు.



కౌన్సిలర్లకు సమాధానం చెబుతున్న కమిషనర్ జగన్నాథ్

సేవా మార్గంలో నడవాలి : ఎమ్మెల్యే



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు, నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సూచించారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు టిసిసి క్రైస్తవ చర్చిలో శనివారం పోరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో క్రైస్తవ మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాచమల్లు, ఆప్కాబ్ రాష్ట్ర చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, పేదలకు ప్రతి ఒక్కరూ సేవ చేయాలన్నారు. ట్రస్టు చైర్మన్ పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించేలా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలన్నారు. తన సతీమణి సుజాతమ్మ జయంతిని పురస్కరించుకుని మార్చి 16న పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. పేదలకు, నిరాశ్రయులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలనే దృక్పథంతోనే తన సతీమణి పేరున ట్రస్టు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో రాజుపాలెం మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, బండారు సూర్యనారాయణ, డాక్టర్ రజని, కోనేటి సునంద, రాజ్యలక్ష్మి, కళావతి, కవిత, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సుధాకర్, వైసిపి నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సమక్షంలో కొండాపురం మండలానికి చెందిన పలువురు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని పనిచేసే వారికి ఎప్పటికీ గౌరవం ఉంటుం దన్నారు. కష్టపడి పనిచేసి ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా చేయా లన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పి.వెంకటరమణతో పాటు నవీన్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, రమణారెడ్డి, నాగిరెడ్డి, మధు ఉన్నారు. కార్యక్రమంలో గోరిశెట్టి బాబు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో భూపేష్‌రెడ్డి

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పర్యావరణ పరిరక్షణే లక్ష్యమని ప్రజాపిత బ్రహ్మకుమారీశ్వరీస్ ఉమా పేర్కొన్నారు. ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీ విద్యాలయం దేశవ్యాప్తంగా చేపట్టిన కల్పతరుహ్ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని షిరిడి సాయి విద్యాసంస్థల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి ఉమా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కరస్పాండెంట్ హైమావతి మాట్లాడుతూ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీ విశ్వవిద్యాలయం వారు చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం చాలా మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ మానవీయ విలువలు కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపల్ సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భావి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని సూచించారు. బ్రహ్మకుమారీస్, కళాశాల యాజమాన్యం, అధ్యాపక, అధ్యాపయేతర బృందం, విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు సుమ, శివ మల్లారెడ్డి, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న బ్రహ్మకుమారి, కళాశాల సిబ్బంది

వినియోగదారుల మన్ననలు పొందాలి



నూతన బజాజ్ వాహనాన్ని అవిష్కరిస్తున్న చక్రపాణిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి బజాజ్ షోరూం యాజమాన్యం మన్ననలు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక అయాన్ బజాజ్ షోరూంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బజాజ్ పల్సర్ పి-150 నూతన మోడల్ టూ వీలర్ వాహనాన్ని చక్రపాణిరెడ్డి ప్రారభించారు. కేక్ కట్ చేసి వినియోగదారులకు పంపిణీ చేశారు. బజాజ్ షోరూం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇబ్రహీం మాట్లాడుతూ టూ వీలర్ రంగంలో బజాజ్ ఆటో ముందంజలో ఉందన్నారు. అనంతరం చక్రపాణిరెడ్డిని షోరూం తరుపున ఎండి ఇబ్రహీం సత్కరించారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ అబ్దుల్ రజాక్, షేక్షావల్లి, ఎస్‌కె మునీర్, సహదేవరెడ్డి, వేమల నాగరాజు, బజాజ్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : మోటర్ వాహనాల్లో బజాజ్ కంపెనీ ఎప్పటికప్పుడు అధునాతన టెక్నాలజీతో నేటి కాలానికి అనుగుణంగా యువతను ఆకర్షించేలా నూతన పల్సర్ 150 బైక్‌ను కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ఆవిష్కరించారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని బజాజ్ షోరూంలో శనివారం నూతన పల్సర్ 150 బజాజ్ బైకును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం శివచంద్రారెడ్డి మాట్లాడుతూ ముందుగా షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. షోరూమ్ మేనేజర్ కె.రాజు మాట్లాడుతూ పల్సర్ ద్విచక్ర వాహనాల్లో నూతన ఒరవడిని సృష్టిస్తోందన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి వైసిపి నాయకులు, బజాజ్ షోరూం నిర్వాహకులు, సిబ్బంది, పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

ఈద్గాకు కనీస వసతులు కల్పించాలని వినతి

ప్రొద్దుటూరు : పట్టణ పరిధిలోని కొర్రపాటు రోడ్డులో ఉన్న ఈద్గాకు కనీస వసతులు కల్పించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా మొహిద్దీన్ కోరారు. ఆ మేరకు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈద్గాకు సంబంధించిన కనీస వసతులు, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డికి విన్నవించుకోగా.. స్పందించిన ఆయన ఈ ఏడాది ఏప్రిల్ 23న పనులపై సిఫారసు చేశారని తెలిపారు. అనంతరం ఆ పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు గుర్తు చేశారు. అప్పట్లో రంజాన్ సమీపంలో ఉన్నందున పనులు వేగవంతం చేయాలని కోరామన్నారు. ఎనిమిది నెలలు అవుతున్నా పనులు మొదలుపెట్టకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఈద్గాలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్, షేక్ మునీర్ పాల్గొన్నారు.



కమిషనర్ వెంకటరమణయ్యకు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

మురుగు నీటిపై బ్లీచింగ్ పౌడర్

- 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో నెలకొన్న మురుగుపై అధికారులు స్పందించారు. ఆ మేరకు శనివారం ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. మురుగు దొడ్లకు సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ నిండి మురుగు నీరు బస్టాండ్ ఆవరణలో నిలిచిన సమస్యపై శనివారం 'ప్రజాశక్తి' దినపత్రికలో 'అధ్వానం బస్టాండ్ ఆవరణం.. ప్రయాణికుల అవస్థలు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించారు. తాత్కాలికంగా బ్లీచింగ్ చల్లడం కాకుండా, మురుగు నీటిని తొలగించి, సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రం చేయాలని స్థానికులు ఆర్‌టిసి అధికారులను కోరుతున్నారు.



అపరిశుభ్రతపై బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న మున్సిపల్ సిబ్బంది

దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మాండస్ తుపాను వల్ల నష్టపోయిన బుడ్డ శనగ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపి డాక్టర్ తులసిరెడ్డి కోరారు. మండలంలోని కత్తులూరు గ్రామంలో సాగు చేసిన బుడ్డ శనగ పంటను శనివారం తులసిరెడ్డి పరిశీలించారు. అలాగే పంట నష్టంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు బుడ్డ శనగ పంటను సాగు చేసేందుకు ఎకరాకు రూ.25 వేలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తుపాను వల్ల బుడ్డ శనగ వేళ్లు కుళ్ళి పోయాయని తెలిపారు. దెబ్బతిన్న పంటను రైతులు దున్నేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు పాలనలో అనావృష్టి, జగన్ పాలనలో అతివృష్టి వల్ల రైతులు ఎక్కువగా నష్టపోయినట్లు చెప్పారు. బుడ్డ శనగ, పత్తి రైతులకు ఎకరాకు రూ.25 వేలు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని తులసిరెడ్డి కోరారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, శివ, సత్తార్, బద్రీ, రాఘవయ్య పాల్గొన్నారు.



దెబ్బతిన్న బుడ్డ శనగ పంటను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

పాఠశాల సర్వమతాల దేవాలయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పాఠశాల సర్వమతాల దేవాలయమని పూజిత ఇంగ్లిష్ మీడియం కరెస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పూజిత ఇంగ్లిష్ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మతాలకు చెందిన విద్యార్థులుంటారని, వారు ఇక్కడి నుంచే మత సామరస్యంతో మెలిగేలా తీర్చిదిద్దగలమన్నారు. అందరూ సమానులే అనే భావన విద్యార్థి దశ నుంచే రావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.మునీంద్రాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుక సందర్భంగా కేక్ కట్ చేస్తున్న యాజమాన్యం

సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మైలవరం

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దొమ్మర నంద్యాల సచివాలయ గ్రామంలో శనివారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్కడి సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని వివరించారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, వై శివభాస్కర్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, బడి గింజల చంద్రమౌళి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ గిరిజనుల సమాఖ్య సభ్యులు పెనుగొండ అంజన్‌కుమార్ కోరారు. శనివారం ఎన్‌టిఎఫ్ సభ్యులు జమ్మలమడుగుకు సంబందించిన గిరిజనుల సమస్యలు ఎస్‌టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను కమిషన్, చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఆదివాసుల హక్కుల సాధనలో ఎల్లవేళల కమిషన్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సభ్యులు పెనుగొండ అంజన్ కుమార్, రిటైర్డ్ ఎన్‌జిఒ క్లాస్-4 అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎరుకల గిడ్డప్ప, ఆల్ ఇండియా ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ మెంబర్ పౌర నాగేంద్ర ప్రసాద్, ఇడుపులపాయ ట్రిబుల్ ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ పెనుగొండ రవికుమార్ పాల్గొన్నారు.



శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎన్‌టిఎఫ్ సభ్యులు

చెరకు సాగు.. ఆదాయం బాగు

ఖాజీపేట : మండలంలోని చెముళ్లపల్లెలో రైతులు ప్రతి ఏటా చెరకును అధిక విస్తీర్ణంలో సాగు చేస్తారు. జిల్లాలో చక్కెర కర్మాగారం మూతపడినా ఈ ప్రాంత రైతులు చెరకు పంట సాగుపై దృష్టి పెడు తున్నారు. అధిక ఆదాయాన్ని పొందు తున్నారు. చెరకును స్థానికంగా ఉన్న వ్యాపారులకే అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. పండ్ల రస వ్యాపారులు చెరకును కొనుగోలు చేసి జ్యూస్ తయారు చేస్తూ వేసవిలో అధిక ఆదాయం పొందు తున్నారు. ఒక్క చెమల్లపల్లి గ్రామంలోనే 150 ఎకరాలకు పైబడి ప్రతి ఏటా చెరకును సాగు చేస్తున్నట్లు ఆ ప్రాంత రైతులు తెలిపారు. ఎకరాకు లక్ష పైబడి ఆదాయం వస్తుందని, పెట్టుబడి, ఖర్చులు పోను ఎకరాకు రూ.60 వేలు మిగులుతోందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి చెన్నూరు చెక్కర కర్మాగారాన్ని పునరుద్ధరిస్తే మరింత మంది రైతులు చెరుకు పంటను సాగు చేసేందుకు ముందుకు వస్తారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి చెన్నూరు చక్కెర కర్మాగారం తెరిపించేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



చెముళ్లపల్లిలో సాగులో ఉన్న చెరకు పంట

IN THE COURT OF THE IVth ADDL DISTRICT JUDGE, KADAPA.
I.A.NO. 416/ 2022
O.S. NO. 21/ 2022

Mekala Sreenivasulu, S/o Subbarayudu, aged 40 years, D.No.6/97, Ramarajupalli (Vi), Kadapa City. **...Petitioner/Plaintiff**

Vs.

Shaik Siddik, S/o Shaik Khader Basha, aged 50 years, D/o 8/726-32, AfsarKhan Colony, Almaspet, Kadapa City & District. **... Defendant/Respondent**

NOTICE

పై నెం. పిటిషన్‌లో పిటిషన్ మీ మీద పై కోర్టులో I.A.No.416/2022 in O.S.No.21/2022 Injection అను పిటిషన్ వేసి ఉన్నాడు. ఆ దావా యందు మీకు నోటీసుకు ఉన్నది. చాలాసార్లు నోటీసులు వచ్చిన మీరు తీసుకోలేదు. కావున శ్రీకోర్టు వారు పేపరులో వేయమని ఆర్డరు ఇచ్చియున్నారు. మీకు వాయిదా 28/12/22 ఉన్నది. వాయిదాకు మీరు ఖుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలెయును. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the Court//
S. SREENIVASULU
Advocate For Petitioner,
KADAPA.

IN THE COURT OF THE IVth ADDL DISTRICT JUDGE, KADAPA.
O.S. NO. 21/ 2022

Mekala Sreenivasulu, S/o Subbarayudu, aged 40 years, D.No.6/97, Ramarajupalli (Vi), Kadapa City. **...Petitioner/Plaintiff**

Vs.

Shaik Siddik, S/o Shaik Khader Basha, aged 50 years, D/o. 8/726-32, AfsarKhan Colony, Almaspet, Kadapa City & District. **... Defendant/Respondent**

NOTICE

పై దావాలో వాది మీ మీద పై కోర్టులో Specific Performance of an agreement అను దావా వేసి ఉన్నాడు. ఆ దావా యందు మీకు నోటీసుకు ఉన్నది. చాలా సార్లు నోటీసులు వచ్చిన మీరు తీసుకోలేదు. కావున శ్రీకోర్టు వారు పేపరులో వేయమని ఆర్డరు ఇచ్చియున్నారు. మీకు వాయిదా 28/12/22 ఉన్నది. వాయిదాకు మీరు ఖుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలెయును. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the Court//
S. SREENIVASULU
Advocate For Petitioner,
KADAPA.

IN THE COURT OF THE HON'BLE IV ADDL., JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL MOBILE COURT, KADAPA.
O.S. NO. 870/2020

Andhra Pragathi Grameena Bank, Represented by its Chief Manager, Jayanagar Colony Branch, Kadapa. (Formerly known as Rayalaseema Grameena Bank). **...Plaintiff**

Vs.

Shaik Mahammad Hidayathulla, S/o. S. Mahaboob Saheb, Muslim, aged about 50 years, Business, residing at D.No. 18/252, Gurram Chinnaiah Street, Kadapa, having died his Legal Representatives of two sons i.e. defendants No.1 and 2,
1) Shaik Fayaz, S/o. Late S. Mahammad Hidayathulla, Muslim, aged about 30, years, Business, Shop at Stall No. 184, Old Vegetable Market, Kadapa, residing at D.No. 18/252, Gurram Chinnaiah Street, Kadapa.
2) Shaik Mainuddin, S/o. Late S. Mahammad Hidayathulla, Muslim, aged about 29, years, Business, Shop at Stall No. 185, Old Vegetable Market, Kadapa, residing at D.No. 18/252, Gurram Chinnaiah Street, Kadapa.
3) Syed Shafiullah, S/o. S.Mahaboob Saheb, Muslim, aged about 51 years, Business, residing at D.No.11/646, G.D.Street, Kadapa City. **... Defendants**

NOTICE TO DEFENDANT NO.3

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.3 to appear on 28-12-2022 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order Of The Hon'ble Court//
B. SYAM SUNDER
Advocate For Plaintiff, KADAPA.